విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 21, ఆగస్టు 2023

ఏఐఎస్ఎఫ్ అనంత నగర నూతన కమిటీ ఏర్పాటు

▸ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సమష్టిగా పోరాడుదామని పిలుపు

విశాలాంధ్ర - జెఎన్టియుఏ: ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర నూతన అధ్యక్షుడు ఉమా మహేష్, ఉపాధ్యక్షులు హరికృష్ణ , ఆనందు ధనుంజయ, గణేష్,నగర ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు,సహాయ కార్యదర్శులు సాయి, జగదీష్ మంజు 21 మంది కార్యవర్గ సభ్యులు, 47 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు కుల్లాయి స్వామి, కార్యదర్శి చిరంజీవి, సహాయ కార్యదర్శి రమణయ్య పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని నీలం సంజీవరెడ్డి భవనంలో ఏఐఎస్ఎఫ్ నగర్ నూతన కమిటీ పై ఎన్నికలు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా హై స్కూల్ హాస్టల్ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల, మండల నియోజవర్గ ,జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ నిర్మాణం బలోపేతం చేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల లో తప్పిదాలను నిర్మూలనకు విద్యార్థులను సంసిద్ధం చేయడం జరుగుతుంది. ఏఐఎస్ఎఫ్ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్1న వరకు బీహార్ లోని బెగుసరై జిల్లాలో జరుగుతున్నాయి.

రాష్ట్ర నిర్మాణ మహాసభలు నెల్లూరులో సెప్టెంబర్ 13 ,14 వ న , అనంతపురం నగరంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలు ఈనెల 23న వరకు జరుగుతున్నాయి. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలంతో జాతీయ నూతన విద్యా విధానాన్ని అమలులోకి తీసుకొని వచ్చింది. జాతీయ నూతన విద్యా విధానం వలన పేద,మధ్య బడుగు బలహీన అనుగారిన వర్గాల విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష వలె మారుతుంది. జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై పోరాటాలకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. మోదీమెప్పుకోసం కేంద్రం దగ్గర మోకరిల్లి రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తున్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకుడు

గొర్రెలు మేకల పెంపకందార్ల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర–కూడేరు: పి.నారాయణపురంలో ఆదివారం ఆంజనేయులు అధ్యక్షతన గొర్రెలు మేకల పెంపకం దారుల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమమునకు రాష్ట్ర అధ్యక్షులు కే పోతలయ్య హాజరయ్యారు. నూతన కమిటీ ఎన్ను కున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షు లుగా ఎస్ రామాంజనేయులు, అధ్యక్షులు టి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఏ ఆంజనేయులు, సహాయ కార్యదర్శి జె ఈశ్వరయ్య, కమిటీ మెంబర్లు ఎస్ ఎర్రి స్వామి, తేజ, ధనుంజయ, వన్నూరప్ప, ఓబులేసు, రమేష్, పరశురాముడు, జై శ్రీరాములు, సురేష్, ఏ వన్నురప్పలను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా గొర్రెల మేక మేకల పెంపకం దారులు రాష్ట్ర అధ్యక్షులు పోతలయ్య, సిపిఐ తాలూకా కార్యదర్శి జే మల్లికార్జునలు మాట్లాడుతూ ప్రభుత్వం ఉంటే వచ్చే మందులు ఇతర సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పోరాటం కొనసాగుస్తామన్నారు.

కరుడుగట్టిన రౌడీషీటర్లకు ఎస్పీ కౌన్సెలింగ్

▸ పాత నేర పంథాకు స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలి..

▸ జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు

హెచ్చరిస్తున్న ఎస్పీ..

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: కఠోర హత్యలు, హీనమైన నేరాలకు పాల్పడి ఏ కేటగిరీలో ఉన్న జిల్లాలోని రౌడీషీటర్లను స్థానిక పోలీసు పరేడ్ మైదానానికి పిలిపించి కౌన్సెలింగ్ చేపట్టిన ఎస్పీ వీరి గత నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం మరియు స్థితిగతులపై ఆరా తీశారు. ఈసందర్భంగా వారి నుద్దేశించి ఎస్పీ మాట్లాడారు మీరు ఏ చెడు పని చేసినా పోలీసులకు తెలిసిపోతుందనే విషయం గుర్తుంచుకోవాలి అన్నారు. పాత పంథా మళ్లీ పునరావృతమైతే పిడి యాక్టు, జిల్లా బహిష్కరణలు తప్పు అన్నారు.

డబ్బు కోసం హత్యలకు పాల్పడితే కిరాయి హంతకులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని పేర్కొన్నారు. రౌడీషీటర్లు బుద్ధిగా జీవించాలి. లేదంటే చట్టపరంగా ఉక్కుపాదం మోపుతాం అన్నారు. ప్రతీ రౌడీషీటర్ కదలికలపై లోతుగా నిఘా వేయాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హద్దు దాటి అల్లర్లు, అలజడులకు పాల్పడినా... చెడునడతతో ఇతరుల్ని ఇబ్బంది పెట్టినా నేరాలకు ఒడిగట్టినా ఎవర్నీ ఉపేక్షించవద్దని సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో డీఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బి.వి.శివారెడ్డి, సి.ఐ లు జాకీర్ హుస్సేన్, ఇందిర, విజయభాస్కర్ రెడ్డి, రెడ్డెప్ప, శివరాముడు, ప్రతాప్ రెడ్డి, అస్రార్ బాషా, నరేంద్రరెడ్డి, నాగర్జునరెడ్డి, ఆర్ ఎస్ ఐ రాజశేఖరరెడ్డి, ఎస్సైలు సుధాకర్ యాదవ్ , రాజశేఖర్ రెడ్డి, రుష్యేంద్రబాబు, దిలీప్ కుమార్ , శ్రీనివాసులు, దుగ్గిరెడ్డి, రాజశేఖర్ , గంగాధర్ , ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విప్లవ యుద్ధనౌక కామ్రేడ్ గద్దర్‌కు నివాళి

విశాలాంధ్ర–కూడేరు: విప్లవ గాయకుడు, జన నాట్యమండలి వ్యవస్థాపకులు కామ్రేడ్ గద్దర్ అన్న మరణం తీరనిలోటనీ పలువురు కొనియాడారు. ఆదివారం కూడేరులోనీ వైయస్సార్ సర్కిల్ నందు ప్రజా గాయకుడు, విప్లవ నాయకుడిగా పేరుగాంచిన గద్దర్ కు కూడేరు మండల మాజీ మావోయిస్టులు సానుభూతిపరులు, సిపిఐ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు నివాళు లర్పించారు. కామ్రేడ్ గద్దర్ యొక్క పోరాటాల గురించి పలువురు వివరించారు.

పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ

విశాలాంధ్ర–ఉరవకొండ: ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా రాకెట్ల, పెద్ద కౌకుంట్ల మరియు ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పెద్ద ఎత్తున దోమల నివారణ పై అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఉరవకొండ మలేరియా సభ్యులు అధికారి భక్తులు కోదండరామిరెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశు భ్రతతో పాటు దోమ పుట్టకుండా, దోమ కుట్టకుండా జాగ్రత్తలు తీసు కోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు దోమతెరలు తప్పక వాడా లన్నారు వీలైనంతవరకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే మంచిది అన్నారు. పంచాయతీ కార్యదర్శుల సహాయ సహకారాలతో దోమల నివారణకు వాలంటరీలు సచివాలయ సిబ్బంది ఆశ ఆరోగ్య కార్యకర్తలు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వరాల సర్వే నిర్వహిస్తారని కోదండరామిరెడ్డి చెప్పారు.

శుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రపంచ దోమల దినోత్సవంపై ర్యాలీ

విశాలాంధ్ర–బొమ్మనహాల్: ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా డాక్టర్ గీత భార్గవి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని గోనేహాల్ గ్రామంలో దోమల వల్ల వచ్చే వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత ఆడ ఎనాపిలిష్ దోమకాటు వలన మలేరియా వ్యాధి వస్తుందని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు గుడ్లు పెడతాయనీ, గుడ్డు ,లార్వా, ప్యూప, పెద్ద దోమగా వారం రోజుల్లో వృద్ధి చెందుతాయని, ఏటా 70,0000లక్షల మంది ప్రపంచ వ్యాప్తంగా దోమకాటు వలన చనిపోతున్నారని ప్రజలకు వివరించారు. పరిసరాలను పరశుభ్రంగా ఉంచుకోవాలనీ ,నీటి డ్రమ్ములపై మూతలు పెట్టుకోవాలని ,వారంకు ఒకసారి డ్రై డే పాటించాలని,పాత టెంకాయ చిప్పలు ,టైర్లు కాల్చివేయాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి గౌతమి ,ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ , ఈశ్వరమ్మ , ఆశలు సరళ ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

తిక్క రామయ్య స్వామి దేవాలయాన్ని పునర్ నిర్మించండి

విశాలాంధ్ర–తాడిపత్రి: తిక్క రామయ్య స్వామి మఠం దేవాలయాన్ని పునర్ నిర్మించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ఆర్. శ్రీనివాసులు ఆదివారము పత్రికా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిక్క రామయ్య స్వామి మఠం భూమి అన్యా క్రాంతం జరిగిందని తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ కు పలుమార్లు వినతి పత్రం అందజేశాము. తిక్క రామయ్య స్వామి మఠం భూమి పరిరక్షించాలని రిలే నిరాహార దీక్షలు కూడా చేపట్టామన్నారు. అలాగే కోర్టుకు కూడా వెళ్ళామన్నారు. దీంతో తాసిల్దార్ ఆధ్వర్యంలో సర్వేరు, వీఆర్వో, దేవాదాయ శాఖ అధికారి వీరందరూ కలిసి తిక్క రామయ్య స్వామి మఠం భూమి హద్దులు చూపించారు. మఠం భూమిని ఆక్రమించిన వారికి నోటీసులు పంపించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు చంద్రశేఖర్, చిన్న రంగయ్య, పల్లె భాస్కర్, శ్రీనివా సులు, రాఘవ, జయరాముడు, ఓబులేసు, రంగయ్య, కుల్లాయప్ప పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

విశాలాంధ్ర–ఉరవకొండ: శ్రావణ మాసం నాగుల చవితి పర్వదిన వేడుకలను ఉరవ కొండ నియోజకవర్గంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నాగుల కట్ట వద్ద భక్తులు పూజలు చేశారు. పుట్టలకు పాలు పోశారు.వేకువజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి కుటుంబ సభ్యులతో నాగులకట్టల వద్దకు తరలివచ్చారు.నాగదేవతకు ప్రీతికరమైన పాలు,నువ్వుల పిండి,పెసరపప్పులను నైవేద్యంగా అర్పించారు. అనంతరం నువ్వుల పిండి,బియ్యం పిండి తదితర ప్రసాదాన్ని పంచి పెట్టారు.

సీనియర్ జర్నలిస్టు ఖాన్ సాబ్ మరణం తీరని లోటు

▸ సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ అబ్దుల్ రసూల్, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: సీనియర్ జర్నలిస్టు ఉర్దూ సియాసత్ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ మరణం సమాజానికి తీరని లోటని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ ప్రజాసంఘాల ప్రతినిధులు ఉద్ఘాటించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మైనార్టీ డెవలప్మెంట్ ఫోరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఖాన్ సాబ్ కు ఘనంగా నివాళులు అర్పించారు.ముందుగా ముస్లిం మత పెద్దలు జహీరుద్దీన్ ఖాన్ ఆత్మకు శాంతిని చేకూర్చే విధంగా పవిత్ర ఖురాన్ పఠనంతో ప్రత్యేక దువా ప్రార్ధనలు నిర్వహించారు.మైనార్టీ డెవలప్ మెంట్ ఫోరం ఉభయ జిల్లాల కన్వీనర్ ఫక్రుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సామాజిక న్యాయవేదిక కన్వీనర్ ప్రముఖ న్యాయవాది అబ్దుల్ రసూల్,సీపీఐ అనుబంధం ఇన్సాఫ్ కన్వీనర్ జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు వలి, ఇన్సాఫ్ నాయకుడు అల్లిపీరా,ఆల్ మేవా నాయకులు షేక్షావలి, మౌలానా రఫీక్, హఫీజ్ అమీర్, జమీయతే ఉలుమా–యే–హింద్ ప్రతినిధి హఫీజ్ ఉస్మాన్, రెయిన్ బో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సద్దాం, ఉర్దూ భాష అభివృద్ధి సంఘాల ప్రతినిధులు జిలాన్, అశ్రఫ్ అలీ, ఎస్సీ సంఘం నాయకుడు నల్లప్ప,ఎస్టీ సంగం నాయకుడు సుకుమార్ నాయక్, బీసీ సంఘం నాయకుడు ఎండి నాగభూషణం,మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు బంగారు భాష ,జాకీర్ హుస్సేన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం ప్రజా గాయకుడు గద్దర్ అంతిమయాత్రలో పాల్గొన్న జహిరుద్దిన్ అలీ ఖాన్ గుండెపోటుతో మృతి చెందడం ఎంతో బాధాకరమైన విషయమని అన్నారు. సమాజంలో వెనుకబాటు తనంతో మగ్గుతున్న ఎస్సీ,ఎస్టీ, బీసీ , మైనార్టీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక విధాలుగా తనవంతుగా సేవలు అందించారని అన్నారు. ముఖ్యంగా ప్రజాస్వామిక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. నైతిక విలువలతో కూడిన జీవితాన్ని గడిపారని సీనియర్ జర్నలిస్టుగా ఉర్దూ పత్రిక రంగానికి అలాగే ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తూ సంఘ సేవకునిగా ప్రపంచ దేశాలలో గుర్తింపబడ్డారని తెలిపారు. రాజకీయ ప్రముఖులతో సన్నిహితంగా ఉంటూ ప్రజా సంక్షేమం అభివృద్ధి కి సంబంధించిన సలహాలు సూచనలు ఇచ్చే వారిని తెలిపారు. మైనార్టీ డెవలప్మెంట్ ఫోరం స్థాపించి నిరుపేద విద్యార్థులకు కంప్యూటర్, స్వయం ఉపాధి శిక్షణ, స్కాలర్షిప్ల పంపిణీ, ఉచితంగా పదవ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ, వితంతువులకు ఆర్థిక సహాయం, వృద్ధులకు పెన్షన్లు, రక్తదాన శిబిరాల ఏర్పాటు, వరద బాధితులకు హితోహితంగా చేయూత, నిరుపేద మైనార్టీ యువతులకు ఉచిత వివాహాలను జరిపించుట లాంటి అనేక కార్యక్రమాలను నిర్వహించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. కోవిడ్- 19 సమయంలో కూడా ఖాన్ సాబ్ సేవలందించారన్నారు. అలీఖాన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో ఏండి ఎఫ్ నాయకులు తాజ్, అన్వర్, వైసిపి మైనార్టీ నాయకుడు మహబూబ్ బాషా, టిడిపి నాయకుడు ఫిరోజ్, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర–యాడికి: పెద్దవడుగూరు మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం సిపిఐ మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి ఈనెల 17వ తేదీ నుంచి మొదలై సెప్టెంబర్ 8వ తేదీ వరకు సిపిఐ బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆదివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో యావత్ ప్రజానీకం తీవ్రంగా నష్టపోతున్నారు పాలకుల నుండి దేశాన్ని కాపాడాలని రాష్ట్రాన్ని రక్షించాలన్నారు. దేశవ్యాప్తంగా మతోన్మాదంతో మైనారిటీలు మహిళలు, రచయితలు, మేధావులు, దళితులు గిరిజనులపై అనేక దాడులు జరిగాయన్నారు. దేశంలో రైతులు కార్మికుల కు భద్రత లేని నల్ల చట్టాలను తీసుకొచ్చి అన్నం పెట్టే రైతన్న కార్మికుల పట్ల తీరని ద్రోహానికి పాలకులు పాల్పడుతున్నారన్నారు. దేశంలో సామాన్య ప్రజలు బతకలేని విధంగా నిత్యవసర సరుకుల ధరలు పెంచేసి డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరల ను పెంచి ప్రజలపై భారం మోపారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెదా,

డెంగీ, మలేరియా నివారణపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: ప్రపంచ దోమల దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నందు జిల్లా మలేరియా అధికారి ఓబులు అధ్యక్షతన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యుగంధర్ ముఖ్య అతిథిగా పాల్గొని సర్ రోనాల్డ్ రోస్ చిత్ర పటానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకోవటం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ... సర్ రోనాల్డ్ రోస్ 1857 మే 13వ తేదీన జన్మించారు. అయన ఒక బ్రిటిష్ శాస్త్రావేత్త, మన సికింద్రాబాద్ మిలిటరీ స్కూల్ నందు డాక్టర్‌గా పనిచేసేవారు. 1897 వ సంవత్సరం ఆగష్టు 20వ తేదీన మలేరియా జ్వరం దోమ కాటు వలన వస్తుంది అని దోమ జీర్ణశయాంతర పేగులలో పరాన్నజీవులు వున్నాయని కనుగొని నిర్ధారించినాడు అందువలన ఈ రోజును మనం ప్రపంచ దోమల దినోత్సవం గా జరిపుకుంటున్నాము అని తెలిపారు. ఈ పరిశోదనకు గాను 1902వలో వైద్యశాస్త్రంలో సర్ రోనాల్డ్ రోస్‌కు నోబెల్ బహుమతి వచ్చిందని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి ఓబులు మాట్లాడుతూ... ఫ్రైడే డ్రైడే, వేక్టర్ కంట్రోల్ హైజిన్ నిరంతర ప్రక్రియ అని ఏ ఎన్ ఎం, పంచాయతీ సెక్రటరీ ఒకరికొకరు సహకరించుకొని దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ దోమలు, వాటి లార్వా గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఫ్రైడే డ్రైడే, వేక్టర్ కంట్రోల్ హైజిన్ యాప్‌ల గురించి ఏ ఎన్‌ఎంలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. వ్యాధులను నివారించటంలో, ప్రజలకు అవగాహన కల్పించటంలో నిరంతరం పనిచేస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సుజాత, డాక్టర్ అనుపమ జేమ్స్, సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హీరేహాళ్‌లో సీసీ రోడ్ల భూమి పూజ..

• వైసిపి పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి

• రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: మండల కేంద్రము నందు దాదాపు 1.26 లక్షల రూపాయలతో నిధులతో డి.హిరేహాల్ గ్రామ అభివృద్ధికి కాపు రామచంద్రారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులను ఆదివారం ప్రారంభించారు. వైసిపి పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రము నందు స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులతో కలిసి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు వైసిపి పాలనలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఏళ్ల తరబడి మట్టి రోడ్లతో బురదమయమైన గ్రామాలు నేడు సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు. కస్తూరిబాయి గాంధీ బాలికల పాఠశాల రుచికర మైన భోజనాలు వడించాలి అని ఎస్ఓకు సూచించారు. జగన్న కాలనీ ఇండ్లను పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మెన్ భోజరాజు నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి, గ్రామ సచివాలయం కన్వీనర్ రాళ్ల తిమ్మరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, జెడ్పీటీసీ హసిన భాను, వైస్ ఎంపిపి బళ్ళారి లింగప్ప, స్థానిక సర్పంచ్ లక్ష్మి, డీఇ రామ్మోహన్, గ్రామ సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, ఓబులాపురం మల్లికార్జున, ఎంపీటీసీ సభ్యులు సుజి మహేష్, ఎర్రిస్వామి, వైస్ సర్పంచ్ కరిడి మల్లికార్జున, వైసిపి సీనియర్ నాయకులు సింగాడి జగదీశ్, రహంతుల్ల, గొల్ల సురేష్, పులకుర్తి చంద్ర, నల్ల బండ్ల వంద్రప్ప, శివారెడ్డి, నాగయ్య, హెచ్ కే. హనుమంతరెడ్డి, గన్నిగౌడ,తిమ్మనగౌడ పాల్గొన్నారు.

ర్యాగింగ్ వద్దు స్నేహమే ముద్దు

విశాలాంధ్ర - జెఎన్టియు ఏ: ర్యాగింగ్ వద్దు స్నేహమే ముద్దు అని ఎన్ఎస్‌యుఐ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సాకే శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే సాయికుమార్ పేర్కొన్నారు.అనంతపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ముద్రించిన రాగింగ్ వద్దు స్నేహమే ముద్దు పోస్టర్లను ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి మాట్లాడుతూ.. ర్యాగింగ్ నిర్మూలనకు, చట్టాలపై అవగాహనకు కల్పించేందుకు పోస్టర్లను విడుదల చేశామన్నారు. విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు శివ, మురళీకృష్ణ, మంత్రి సుదర్శన్, పుల్లలరేవు మంజునాథ్ , నవీన్, అంకె నాగ,అనుమేష్ పాల్గొన్నారు.

స్వర్ణకారుల సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని స్వర్ణకారుల సంఘం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముస్లిం స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ ముస్లిం స్వర్ణకారుల సంఘం ఎన్నికలు జరుగుతున్నాయి. వాటికి సంబంధించి రాష్ట్రంలో 16 పోలింగ్ బూత్ సెంటర్లు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా తాడిపత్రిలో కూడా పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలో పోలింగ్ బూత్ కన్వీనర్‌గా ప్రొద్దుటూరు ఎస్.మహబూబ్ బాషాని నియమించడం జరిగింది. తాడిపత్రి ఏజెంట్లుగా ఎస్.సలీం భాష , ఏ.ఖాజా, ఏ.ఖలీల్ , ఎస్.జాఫర్‌లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం నాయకులు, సభ్యులు, స్వర్ణకారులు పాల్గొన్నారు.

బీబీ జైనబ్బి ఉరుసు ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండలో ప్రసిద్ధి చెందిన "పాక్ దామన్ హాజరత్ సయ్యదున్నిసా బీబీ జైనబ్బి రహంతుల్లా అలైహా" అమ్మవారి ఉరుసు ఉత్సవాల పోస్టర్లను ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ఆవిష్కరించారు.శనివారం రాత్రి మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కమిటీ సభ్యులు కలిసారు.ఉరుసు ఉత్సవాలకు ఆహ్వానించారు. ఉత్సవాల పోస్టర్లను వారిచే కమిటీ సభ్యులు ఆవిష్కరింపజేశారు. సెప్టెంబర్ 13 న గంధం, 14 న ఉరుసు జరిగుతుందని తప్పక రావాలని విశ్వేశ్వరరెడ్డిని వారు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వైస్సార్సీపీ మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గవిమఠంలో భగవద్గీత పురాణ కార్యక్రమం

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో గవి మఠం సంస్థానంలో నేటి నుంచి భగవద్గీత పురాణ ప్రవచన కార్యక్రమాలు నిర్వహించుచున్నట్లు గవి మఠం దేవస్థానం సహాయ కమిషనర్ చిట్టమ్మ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల వారి ఆదేశాలను అనుసరించి శుద్ధ పంచమి ఈనెల 21వ తేదీ నుంచి భాద్రపరమాసం శుద్ధ పంచమి 20 వరకు శ్రీమద్ భగవద్గీత పురాణ ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుండి ఏడున్నర గంటల వరకు గోరంట్ల గ్రామం నందిమఠంకు చెందిన ప్రవచనాకర్త నారప్ప స్వామిచే భగవద్గీత పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తాదులకు వివరించడం జరుగుతుందన్నారు.కావున నెల రోజులు పాటు జరిగే ఈ సువర్ణ అవకాశాన్ని భక్తాదులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

నిబంధనలను కాలరాస్తున్న బార్ అండ్ రెస్టారెంట్‌ను మూసివేయాలి

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన భవాని బార్ అండ్ రెస్టారెంట్‌ను తక్షణమే మూసివేయాలని ఉరవకొండ పట్టణానికి చెందిన బ్యాళ్ల ప్రసాద్, శేఖర్ ఎక్సైజ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. జనవాసాల మధ్య బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహిస్తున్నారని దీనిని తక్షణమే మూసి వేయాలని అనంతపురంలో గ్రీవెన్స్ సెల్లులో గత సోమవారం వీరు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విచారణ చేసి నిబంధనలకు విరుద్ధంగా ఉంటే రెస్టారెంట్‌ను మూసివేయాలని ఆదేశించడంతో ఆదివారం ఎక్సైజ్ సీఐ జగదీశ్వర్ రెడ్డి, ఎస్సై గురురాజు విచారణ కోసం వచ్చారు. దీనిపై అభ్యంతరాలు తెలుపాలని ఫిర్యాదు దారులైన ప్రసాద్ ను మరియు శేఖర్ ను ఉరవకొండ ఎక్సైజ్ కార్యాలయానికి పిలిపించారు. దీనిపై ఫిర్యాదుదారులు మాట్లాడుతూ బార్ అండ్ రెస్టారెంట్ పూర్తిస్థాయి లో జనవాసాలు మధ్య ఉందని ఈ ప్రాంతంలో దేవాలయము కళ్యాణమం టపము ఉన్నాయని రెస్టారెంట్ వల్ల ప్రజలు ఇబ్బందులకి గురవుతున్నారని దీనిపై సమీపంలోనే ప్రజాభిప్రాయ సేకరణ చేసి చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. బార్ అండ్ రెస్టారెంట్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని తాసిల్దార్ కూడా నివేదిక ఇచ్చారని పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఎక్సైజ్ కార్యాలయంలో ఎలా విచారణ చేస్తారని వారు ప్రశ్నించారు రెస్టారెంట్‌ను మూసివేసేవరకు కూడా తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. మరోసారి జిల్లా కలెక్టర్ కలుస్తామని అవసరమైతే కోర్టును కూడా ఆశ్రయిస్తామని వారు తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 21, ఆగస్టు 2023

నియంత ప్రభుత్వాలను గద్దె దింపుదాం

• సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప

పోస్టర్లు విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: పాలకులు నియంతులయితే ప్రజలు బానిసలుగానే మిగులుతారని, కేంద్ర, రాష్ట్ర బిజెపి, వైసిపి ప్రభుత్వాలను గద్దె దింపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప, నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి అంటూ ఈనెల 17న ప్రారంభమై సెప్టెంబర్ 8 దాకా జరిగే సిపిఐ బస్సు జాతను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం కళ్యాణదుర్గం తహసిల్దార్ ఆఫీస్ ముందు సిపిఐ నాయకులు

నియోజకవర్గం కార్యదర్శి మహాదేవ రైతు సంఘం తాలూకా కార్యదర్శి నరసింహులు పట్టణ కార్యదర్శి ఓంకార్ కంబదూర్ బ్రహ్మసముద్రం మండల కార్యదర్శులు తిరుపాల్ నాగరాజు నాయక్, నాయకులు అశ్వర్థ, బుడెన్, సల్లావుద్దీన్ తిప్పేస్వామి తో కలిసి వాల్ పోస్టర్లను (గోడ పత్రికలను) సిపిఐ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 3, 4 తేదీలలో సిపిఐ బస్సుజాత అనంతపురం జిల్లాలో పర్యటిస్తుంది అన్నారు. సెప్టెంబర్ 4న కళ్యాణదుర్గంలో పర్యటించే బస్సు జాతను ప్రజలు విజయవంతం చేయాలని అన్నారు. బిజెపి, వైసిపి ప్రభుత్వాలు రాష్ట్రాన్ని వంచనకు గురి చేశాయి అన్నారు. జగన్ రెడ్డి నాలుగు సంవత్సరాలుగా రివర్స్ పాలన సాగిస్తున్నారు అన్నారు. అమరావతిని నాశనం చేసి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అన్నారు. 8 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని, ఆస్తి, చెత్త ,నీటి పన్నులు, ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజల జేబులు కొల్లగొట్టారు ఉన్నారు. 10 లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారు అన్నారు. కృష్ణపట్నం పోర్టు, సోలార్ ఒప్పందలు అదానికి అప్పనంగా కట్టిబెట్టారు అన్నారు. మోడీ ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని వంచనకు గురిచేసింది అన్నారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ఆపాలన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పెంచి 600 కూలి ఇవ్వాలన్నారు. మైనార్టీలు, దళితులు గిరిజనుల పైన దాడులు ఆపాలున్నారు. లోటు బడ్జెట్, రాజధాని, పోలవరం కు నిధులు ఇవ్వాలని అన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టును ఆపి రాయలసీమ జిల్లాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.

ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించేందుకే కుట్ర

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించే కుట్లలో భాగంగానే స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బోగస్ ఓట్లు ఉన్నాయంటూ ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయడం సరి అయిన పద్ధతి కాదని మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు గోనుగుంట్ల సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం తన వ్యక్తిగత కార్యాలయంలో విలేకరులతో గోనుగుంట సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ఓట్లను తొలగిస్తే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే కేతిరెడ్డి పై ఫైరయ్యారు. పోతుల నాగేపల్లి లేఅవుట్లో పేదలకు కాదని ఇతరులకు పట్టాలు ఏ విధంగా ఇస్తారని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి రాజకీయ స్వలాభం కోసము ఎన్నో కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఓటర్ సర్వే పారదర్శకంగా జరగాలని, అలా కాదని అధికార పార్టీ చెప్పినట్లు ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగిస్తే, ఆర్డిఓ, తాసిల్దారులు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. అధికారులు అర్హులకు మాత్రమే ఇంటి పట్టాలు ఇవ్వాలని అనహారత లేని వారికి పట్టాలిస్తే ఖచ్చితంగా అధికారులు జైలుకు పోయే పరిస్థితి వస్తుందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఎన్నో తప్పిదాలు జరుగుతున్నాయని వీటిపై సిటింగ్ జడ్జ్ చేత విచారణ చేసి, తప్పు చేసిన ఎవరిపైనైనా కూడా చర్యలు తీసుకునే విధంగా చేస్తామన్నారు. అనంతరం మండల పరిధిలోని నేలకోట తాండా లోని రాజా నాయక్ కుమారుడు భానుతేజ నాయక్ గత కొద్ది రోజుల క్రితం హార్ట్ సర్జరీ చేయించుకున్నందున వైద్య ఖర్చులకోసం 15000 రూపాయలు నగదును ఆర్థిక సహాయంగా గోనుగుంట్ల సూర్యనారాయణ అందజేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు సుదర్శన్ రెడ్డి, డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డి, దుస్సా కృష్ణ, బోడగల గిరిధర్, రాప్తాటి రాము, తుంపర్తి పరమేష్, దేవేందర్ రెడ్డి, నబి రసూల్, అశ్వత్థ నాయుడు, చిలకం సూర్యనారాయణ రెడ్డి

పేద రైతుకు అండగా ఉంటాం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని చంద్రగిరి గ్రామం నందు ఆదివారం భక్త కనకదాస విగ్రహావిష్కరణ మహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కురుబ సంఘం నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి సమావేశంలో తాడిమర్రి మండలం మర్రి మేకల పల్లి గ్రామానికి చెందిన రైతు చిన్న గంగన్న యొక్క చీని చెట్లను మరియు పైప్ లైన్లను డ్రిప్పు పైపులను మోటార్లను ధ్వంసం చేయడం చాలా బాధాకరమని కురుబ కృష్ణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రాజకీయ పార్టీకి కానీ సంబంధం లేని వ్యక్తిని ఆర్థికంగా నష్టపరచడం పంటలను విధ్వంసం చేయడం మంచి నైజం కాదని, ఈ విషయం మీద రైతు చిన్న గంగన్నకు న్యాయం జరిగే వరకూ కలెక్టర్కు జిల్లా పోలీస్ అధికారులకు సమస్యను విన్నవించి రైతుకు కురబ సంఘం నుంచి కూడా తమ వంతు ఆర్థికంగా ఆదుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామకోటి ఆదినారాయణ, సర్పంచ్ ఆదినారాయణ, అశ్వర్థ నారాయణ, వరప్రసాద్, ఆంజనేయులు, మల్లికార్జున, ఆదినారాయణ, ఇతర కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేసిన కందికుంట

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలో ఉన్న ఉడుముల కుర్తి పంచాయితీ లో ఉన్న ఇందూకురి పల్లి గ్రామ నివాసి అయిన టీడీపీ కార్యకర్త అయిన సూరి వల్ల మామ బాలు మరణించిన విషయం తెలియగానే కదిరి తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ వెంటనే స్పందించి వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చి బాలు కుటుంబ సభ్యులకు 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తలుపుల మండల కమిటీ నాయకులు,యూనిట్ ఇంచార్జ్, బూత్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవ అవార్డు గ్రహీతకు సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉత్తమ సేవ అవార్డు గ్రహీత ఆర్టీసీ డ్రైవర్ అంజే నాయక్ ను పెనుకొండ మండల కమిటీ తరపున రహదారులు భవనాల అతిథి గృహం నందు ఘనంగా సన్మానించారు. అంజే నాయక్ కి దాదాపుగా 30 అవార్డులు రావడం అందులో 5 గోల్డ్ మెడల్స్ అవార్డు రావడం మా జాతికి ఎంతో గర్వకారణం గిరిపుత్రుని సన్మానించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని బంజారా సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు శ్యామ్ నాయక్. భాస్కర్ నాయక్. గంగాధర్ నాయక్, నారాయణ నాయక్, హనుమంతు నాయక్ ,బాలు నాయక్, బాబూజీ నాయక్, చంద్ర నాయక్ ,రవి నాయక్, గోవిందా నాయక్ ,లక్ష్మీ రామ్ నాయక్, విశ్వనాథ్ నాయక్, మరియు బంజారా సోదరులు పాల్గొన్నారు.

5న ధర్మవరంలో చేనేత కార్మికుల సదస్సు

విశాలాంధ్ర-గోరంట్ల: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 న ఉదయం 10 గం,లకు ధర్మవరం పట్టణంలో చేనేత కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు, ఈ సందర్భంగా జరిగే చేనేత కార్మికుల సదస్సుకు మాజీ జవులి శాఖ మంత్రి, మాజీ ఎంపీ నిమ్మలకిష్టప్పను గోరంట్ల లోని ఆయన స్వగృహానికి వెళ్లి సదస్సుకు రావాలని ఆహ్వానించారు, అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్,రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య,నియోజకవర్గ కార్యదర్శి శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేసి మా జీతాలు చెల్లించండి



విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ సత్య సాయి నీటి పథకమును నిర్వీర్యం చేయకుండా ఈ పథకాన్ని నమ్ముకుని 600 మంది కార్మికులు వారి కుటుంబాలు శ్రీ సత్యసాయి నీటిని నమ్ముకోవడం జరిగిందని, పది నియోజకవర్గాల ప్రజలు కూడా దీనిపై ఆధారపడి ఉన్నారని, నిధులు వెంటనే విడుదల చేసి, మా జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, శ్రీ సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులు తెలియజేశారు. అనంతరం ఎర్రగుంట పంప్ హౌస్ రామచంద్ర, రాజేంద్రరెడ్డి, నారాయణ, రియాజ్, నజుముద్దీన్ మాట్లాడుతూ వర్షాలు తగ్గుముఖం పట్టాయని నీటి ఎద్దడి ఏర్పడి అనావృష్టి ఏర్పడే ప్రమాదం పొంచి ఉందని వారు తెలిపారు. ప్రాజెక్టు నిర్వీరం అయిన తర్వాత ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మించడం ప్రభుత్వానికి పెద్ద సవాల్ అవుతుందని తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధుల సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

ప్రారంభమైన ఏడు శనివారముల వ్రతం పూజలు

ఆలయ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్, అర్చకులు రాజేష్ ఆచార్యులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని శ్రీనివాస నగర్లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏడు శనివారముల వ్రతం పూజలు అర్చకులు రాజేష్ ఆచార్యులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతములో 23 మంది మహిళలు సామూహికంగా వ్రతంలో పాల్గొని, వెంకటేశ్వర స్వామి ఫోటోకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అర్చకులు అధ్యక్షులు చెన్నం శెట్టి జగదీష్, కార్యదర్శి జింకా రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ వ్రతమును నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నందుకు సంతోషాన్ని వారు వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరూ కూడా కష్టాలను వీడి, సుఖశాంతులతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులందరికీ అధిక దిగుబడితో పంటలు రావాలని, కుటుంబంలోని అందరూ కూడా పూర్తి ఆరోగ్యంతో సుఖశాంతులతో ఉండాలన్న సంకల్పంతో ఈ వ్రతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చెన్నం శెట్టి శ్రీనివాసులు, రమేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలోని పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సర్పంచ్ చిన్న గంగప్ప ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి వైద్య బృందం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది, ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన రోగులకు బ్లడ్ షుగర్, బిపి, ఈసిజి, 2డి ఏకో తదితర గుండె వైద్య పరీక్షలు 210 మందికి నిర్వహించారు, 40 మందికి శస్త్ర చికిత్సలు అవసరం కావడంతో ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వారికి వైద్య సేవలు అందించేందుకు సోమవారం ఉచితంగా బస్సులో తరలించి చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా మార్క్ సూపర్ స్పెషాలిటీ ఉండే ఆసుపత్రి సర్జన్ గుండె వైద్య నిపుణులు అమర్ మహేష్, కార్డియాలజిస్ట్ హర్షద్, మేనేజర్లు డి వినోద్ కుమార్, వెంకటేష్ తో పాటు 8 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు, అలాగే పాలసముద్రం సర్పంచ్ చిన్న గంగప్ప వైద్య శిబిరానికి కావలసిన ఏర్పాట్లను నిర్వహించారు, వార్డ్ మెంబర్లు ఆదిరెడ్డి, లక్ష్మణ నాయక్, ప్రైవేటు వైద్యులు నరసింహులు, రామలింగయ్య, కోదండ రామయ్య తదితరులు పాల్గొన్నారు, అలాగే వైద్యులకు సర్పంచ్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా సర్పంచ్ చిన్న గంగప్ప ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్యశిబిరం ఏర్పాటు చేయడం పట్ల ప్రజలుఅభినందనలు తెలిపారు.

గ్రూప్ వన్‌లో మెరిసిన పేదింటి ముద్దుబిడ్డ

విశాలాంధ్ర-బుక్కపట్నం: నిరుపేద గిరిజన కూలి కుటుంబంలో పుట్టి చదువుకు పేదరికం అడ్డు రాదని నిరూపించాడు నర్సింపల్లి తాండ గ్రామానికి చెందిన యువకుడు శివకుమార్ నాయక్ మండల పరిధిలోని అడవి నార్సింపల్లి తాండ గ్రామానికి చెందిన లేట్ చెన్నకేశవులు నాయక్, నారాయణమ్మ బాయ్ మూడవ కుమారుడు శివకుమార్ నాయక్ గ్రూప్ వన్‌లో తన సత్తా చాటాడు. గిరిజన నిరుపేద కుటుంబంలో పుట్టి డెక్కాడితే కానీ డొక్కాడని స్థితిలో జీవనం సాగిస్తూ అన్నఆటతోలుతూ తమ్ముడిని చదివిస్తూ ఉండేవాడు.రవికుమార్ నాయక్ స్వగ్రామంలో ప్రాథమిక విద్య అభ్యసించి, పదవ తరగతి వరకు పెనుగొండ పాఠశాల నందు చదివి అలా అంచలంచలగా ఎదుగుతూ తల్లిదండ్రులకు అన్న కు బరువు కాకూడదని దృఢ నిశ్చయంతో ఉన్నత విద్య వైపు దృష్టి సారించి డి ఫార్మసీ, ఏం ఫార్మసీ పూర్తి చేసి రైల్వేలో ఉద్యోగం సంపాదించి కుటుంబాన్ని పోషించేవాడు. ఈ క్రమంలోనే ఎలాంటి శిక్షణ తీసుకోకుండా గ్రూప్ వన్ స్థాయికి ఎదగాలనే దృఢ సంకల్పంతో చదివి ఈ దశలోనే గ్రూప్ వన్ లో విజయం సాధించి అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా ఎన్నికయ్యారు. గ్రూప్ వన్ అధికారిగా ఎన్నికైన శివ కుమార్ నాయక్ ను ఎంఈఓ గోపాల్ నాయక్, గ్రామస్తులుతల్లిదండ్రులు అభినందించారు.

రైతులకు వంద శాతం బీమా పరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: గత కొన్నేళ్లుగా ఎన్నడూ లేని విధంగా ఈసారి మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి వేరుశన పంట పూర్తిగా నష్టాల పాల అవుతుండడంతో ప్రభుత్వం తక్షణమే వేరుశనగ రైతులకు ఈసారి వందశాతం బీమా పరిహారం మంజూరు చేయాలని సిపిఐ పార్టీ నాయకులు ముదిగుబ్బలో ఆదివారం విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా లోనే పెద్ద మండలం గా పేరుగాంచిన ఈ ప్రాంతంలో డెబ్బయ్ శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి తద్వారా వేరుశనగ పంట జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు, ఈ నేపథ్యంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు అవుతున్నా నేటికీ మండలంలో ముప్పై శాతం వర్షపాతం కూడా నమోదు కాలేదన్నారు,ఈ మేరకు రెవెన్యూ వర్గాల గణాంకాల ప్రకారం జూన్ నెల ప్రారంభం నుంచి ఇప్పటివరకు వరకు మండలంలో సగటున 251.5 వర్షం పడాల్సి ఉండగా ఈసారి ఇప్పటివరకు కేవలం 69.3 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదు కావడంతోపాటు మైనస్72.4 మిల్లీమీటర్ల వర్షపాతం లోటు ఏర్పడిందని సిపిఐ నాయకులు శ్రీనివాసులు వివరించారు, గత రెండు మూడు ఏళ్ల నుంచి నుంచి అతివృష్టితో పంటలు నష్టపోగా ఈసారి అనావృష్టితో దీర్ఘకాలం వర్షాలు కురవక వేరుశనగ, కంది, తదితర వర్షాధార పంటలు కళ్ళ ముందరే నిట్ట నిలువునా ఎండిపోతుండడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కనుక ఈసారి వేరుశనగ, కంది పంటలు నష్టపోయిన రైతన్నలకు వందశాతం బీమా పరిహారంతో పాటు అదే రీతిలో ఇన్పుట్ సబ్సిడీ కూడా మంజూరు చేయాలన్నారు,అదేవిధంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవడానికి ఉచితంగా రైతన్నలకు తగిన విత్తనాలను కూడా పంపిణీ చేయాలని లేనిపక్షంలో త్వరలోనే ప్రభుత్వ కార్యాలయాల ఎదుట రైతులతో కలిసి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరంతర ఆందోళ కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు , ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తిప్పయ్య సీనియర్ నాయకులు కృష్ణయ్య, శంకర బుజ్జి, వెంకటేష్ నాయక్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు,

అన్నదమ్ముల అనుబంధానికి ఆదర్శప్రాయుడు మహర్షి వాల్మీకి

విశాలాంధ్ర-రాప్తాడు: అన్నదమ్ముల అనుబంధానికి ఆదర్శప్రాయుడు మహర్షి వాల్మీకి అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కొనియాడారు. రాప్తాడు మండల కేంద్రంలో వాల్మీకి ఉత్సవ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ఆదివారం తెల్లవారుజామున వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్యన ప్రతిష్టించారు. వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యేతోపాటు అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, జెడ్పీ ఛైర్మన్ బోయ గిరిజమ్మ మొక్కులు తీర్చుకున్నారు. విశ్వమంతా ప్రభావితం చేయగలిగే వాల్మీకి మహర్షి అందరివాడని, శ్రీరామ చరితను కనులవిందుగా,వీనులవిందుగా అందజేసిన గొప్ప రామభక్తుడన్నారు.ప్రతి ఒక్కరూ రాముడి విధానంలోకి రావాలని ప్రతి ఒక్కరూ రామరాజ్యాన్ని నడిపించాలని కోరారు. ఆయన విధానాలను ప్రతి ఒక్కరూ అవలంబించి మానవతా మూర్తులుగా, గొప్ప రామ భక్తులుగా ఆదర్శం కావాలన్నారు.వైసీపీ నాయకులు, వాల్మీకి సంఘాల నాయకులు పాల్గొన్నారు. మహర్షి వాల్మీకి విగ్రహాన్ని సందర్శించిన పరిటాల సునీత...రాప్తాడు మండల కేంద్రంలో వాల్మీకి ఉత్సవ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మహర్షి వాల్మీకి విగ్రహాన్ని మాజీ మంత్రి పరిటాల సునీత, యువనేత పరిటాల శ్రీరాం సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. రామాయణ ఇతిహాసాన్ని రచించిన మహర్షి వాల్మీకి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుద్దామని వారు పిలుపునిచ్చారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. వాల్మీకి సంఘాలనాయకులు,టీడీపీ,సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుంది

విశాలాంధ్ర - ధర్మవరం : రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని రిటైర్డ్ కంటి వైద్యాధికారి, ఇండియన్ రెడ్ క్రాస్ ధర్మవరం శాఖ చైర్మన్ డాక్టర్ నరసింహులు శ్రీ సత్యసాయి జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్జీవో హెూమియో ఇండియన్ రెడ్ క్రాస్ వారు అఖిల భారత చిరంజీవి యువత సంఘం, రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరమును నిర్వహించుకున్నారు. ఈ శిబిరాన్ని డాక్టర్ నరసింహులు, పోలా ప్రభాకర్, డాక్టర్ సత్య నిర్ధారణలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రెడ్ క్రాస్ ప్రతినిధులతో పాటు అఖిలభారత చిరంజీవి యువత సంఘం పట్టణ అధ్యక్షుడు సీనియర్ అభిమాని కడపల సుధాకర్ రెడ్డి రక్త దాతలతో ఈ శిబిరా విశిష్టతను తెలిపారు. ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సినీ యాక్టర్ చిరంజీవి దేశస్థాయిలో ప్రముఖ పాత్ర వహించడం జరిగిందని, ఈనెల 22న చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించుట నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. రక్తదాతల ద్వారా పునర్జన్మ కలుగుతోందని తెలిపారు. తదుపరి ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్, పట్టణ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ నరసింహులు, డాక్టర్ సత్య నిర్ధారణలు మాట్లాడుతూ నేడు ధర్మవరం పట్టణంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎంతోమందికి ప్రాణదాతలు కావడం శుభదాయకమని తెలిపారు. ఇందులో రక్త బంధం సొసైటీ నిర్వాహకులు కన్నా వెంకటేష్ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా రక్తదానం చేయుటలో మంచి గుర్తింపు పొందారని తెలిపారు. 35 మంది రక్త దాతలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిరంజీవి సీనియర్ అభిమాని కడపల సుధాకర్ రెడ్డి రక్త బంధం సొసైటీ అధ్యక్షుడు కన్నా వెంకటేష్, రఫీ, శివప్రసాద్, వినయ్, ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు రమేష్, కొండయ్య, కార్యదర్శి శివయ్య, కోలా నాగార్జున, మంజునాథ్ పాల్గొన్నారు.

మల్లాపల్లిలో ఆవు చోరీ

విశాలాంధ్ర-గోరంట్ల: మల్లాపల్లి గ్రామంలో సర్పంచ్ శివానందకు చెందిన 40 వేల విలువగల ఆవును గుర్తుతెలియని దుండగులు ఆదివారం తెల్లవారు జామున తరలించినట్లు తెలిపారు, నందగోకుల ఆశ్రమంలో ఆవును షెడ్డులో ఉంచామని తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఎవరికైనా ఆవు కనపడితే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించండి

విశాలాంధ్ర-ధర్మవరం: నేటి వైసీపీ ప్రభుత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలను నియోజకవర్గంలోని ప్రజలందరికీ వివరించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారి స్వగృహంలో మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వం పై విసుగు చెందారని, వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ మంచి మెజారిటీలో వచ్చే విధంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారందరికీ కూడా కొత్త ఓటును నమోదు చేయించాలని తెలిపారు. ప్రతి వాడు గ్రామంలో తిరుగుతూ ఓటు హక్కు పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఓట్లు ఉన్నాయా? లేదా? లేకపోతే ఎలా ఓటు లేకపోయింది?, ఏవైనా పొరపాట్లు జరిగాయా? అన్న విషయాన్ని గమనిస్తూ ప్రతి ఒక్కరికి ఓటు కార్డు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఓట్లు తొలిగిపోవుట, ఓట్లు బదిలీ కావుట, మృతి చెందిన వారి ఓటు తదితరు వాటిపై నిరంతర పర్యవేక్షణ ఉంటేనే అసలైన అర్హత గల ఓట్లు నియోజకవర్గంలో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో 20వేల ఓట్ల దాకా నమోదు అయ్యేలా కృషి చేస్తూ ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌర్ణమి గరుడ సేవలో భక్తాదులు పాల్గొనండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఈనెల 31వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు పౌర్ణమి గరుడ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం,ఆలయ ఈవో వెంకటేశులు పేర్కొన్నారు తిరుమల తిరుపతి దేవస్థానములో నిర్వహించిన ప్రకారం ఇక్కడ కూడా నిర్వహిస్తున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ గరుడ సేవకు దాతలుగా బోడగల నారాయణప్ప అండ్ సన్స్, బాలాజీ అండ్ బ్రదర్స్ వారు నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు తర్వాత, సాయంత్రం 6 గంటల నుండి రాత్రి వరకు ప్రత్యేక వాహన ఊరేగింపు కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని, పౌర్ణమి గరుడ సేవా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు తెలిపారు.

వేదమంత్రాల నడుమ దేవాలయ శంకుస్థాపన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సిద్దయ్యగుట్టలో 600 సంవత్సరాలు చరిత్ర కలిగిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయ శంకుస్థాపన,పూజా కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జయశ్రీ,భర్త డాక్టర్ నరసింహులు, కమిటీ సభ్యులు ఈ శంకుస్థాపన పూజా కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సతీమణి సుప్రియ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం జయశ్రీ,గద్దం పార్థసారథి, పుట్లూరు నరసిం హులు, కలవల మురళీధర్ మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణమ్మకు దాతల సహాయ సహకారాలు ఎంతో అవసరం గా ఉందని, ఆసక్తిగల భక్తాదులు దాతలు ఆలయ నిర్మాణానికి నగదు రూపేనా సహాయ సహకారాలు అందించాలని వారు తెలిపారు. కళ్యాణ మండపము, భక్తుల తల నీలాల కొరకు కళ్యాణకట్ట, శ్రీ గరుత్మంతుని విగ్రహం ఏర్పాటు, తదితర నిర్మాణాలను కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. 25వేల రూపాయలు ఆ పైన చెందా ఇచ్చిన దాతల పేర్లను శాశ్వతంగా శిలాఫలకంపై వ్రాయించబడునని తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల
పరిష్కారంకై చలో విజయవాడ

విశాలాంధ్ర - హిందూపురం : ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 22న చలో విజయవాడ, సిడిఎంఏ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం కరపత్రాలు విడుదల చేశారు. ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు కనీస వేతనం 18500 ఇవ్వాలని, స్కూల్ స్వీపర్లకు కనీస వేతనం 15000 ఇవ్వాలని, పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, తొలగించిన కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వం వెంటనే ఉద్యోగం ఇవ్వాలని, సిపిఎస్ రద్దు తదితర డిమాండ్లతో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ ఉపాధ్యక్షులు షక్రుద్దీన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు ముత్యాలప్ప, ఈరప్ప, కోశాధికారి సురేష్ , ఉపాధ్యక్షులు కుల్లాయప్ప మూర్తి, అంజి పాల్గొన్నారు.

ఘనంగా భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-పెనుకొండ: దుద్దేబండ పంచాయతీ చంద్రగిరి గ్రామము నందు ఆదివారం తత్వజ్ఞానాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా సంగీత సాహిత్యాలను కూర్చి అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప భక్తుడు,కురబ సామాజికవర్గ ఆరాధ్య దైవం కనకదాసు విగ్రహ ప్రతిష్ట మహెూత్స వనికి ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహావిష్కరణ చేసిన మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు శంకర్ నారాయణ మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత, కృష్ణమూర్తి, సామకోటి ఆదినారాయణ, ఎంపీపీ గీతా రామ్ మోహన్ రెడ్డి సర్పంచ్ గౌతమి శ్రీకాంత్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, సర్పంచ్ ఆదినారాయణ, వెంకట్ రాముడు, వరప్రసాద్ చంద్రశేఖర్, మల్లికార్జున, ముత్యాలు, అంజనేయులు, కురుబసంఘం నాయకులు పాల్గొన్నారు.

ఏ కొత్తపల్లి చెరువు కుంటలో శవం లభ్యం

విశాలాంధ్ర-అమడగూరు: ఏ కొత్తపల్లి చెరువు కుంటలో ఆదివారం తెల్లవారుజామున దుర్వాసన రావడంతో గ్రామస్తులు శవాన్ని గుర్తించి స్థానిక పోలీసులకు తెలియజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి హుటాహుటిన వెళ్లి మృతదేహాన్ని యువకుల సహాయంతో బయటకు తీయించారు. మృతుడు ఏ కర్ణాటక రాష్ట్రంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన జోగిరెడ్డి హరికృష్ణ గా గుర్తించారు. మృతునికి మతిస్థిమితం లేదని, అనేకమార్లు ఇల్లు వదిలి తిరిగేవాడని తెలియజేశారు.



IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE: DHARMAVARAM

OS.NO. 310/2022

Between : O. Venkata Siva Reddy ..... PLAINTIFF
AND
O. Lakshmi Narasamma and others .... DEFENDANTS

Notice to Defedant No. 03
O. Nagarathnamma W/o N. Aswartha Reddy, aged about 37 years, Hindu, Cultivation, residing at Naranagepalli village, Roddam Mandal, Sri Sathya Sai District.

పై నెంబర్ కేసులో రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తము 11-10-2023వ తేది ఉదయం 10-30గంటలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వయంగా కాని లేదా వకీలు ద్వారా కాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరని తెలుపడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 11-10-2023

BILLE NARENDRA, For AKM. ADVOCATE, DHARMAVARAM

SRI SATHYASAI (Di), A.P.